క్లుప్తంగా

రోడ్లపై చెత్తవేస్తే చర్యలు

శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి



డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తున్న సిబ్బంది

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ అన్నపూర్ణనగర్ కాలనీలో కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి ఆధ్వర్యంలో సిబ్బంది డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే జరిమాన విధిస్తామని హెచ్చరించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా మీ ఇళ్ల ముందుకు వస్తున్న స్వచ్ఛ ఆటోల్లోనే వేయాలని కోరారు. కార్యక్రమంలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్ బి.రాకేశ్, కాలనీవాసులు, సిబ్బంది ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

మీర్‌పేట: వేసవిని దృష్టిలో పెట్టుకొని నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. మీర్‌పేట గాయత్రీనగర్ కూడలిలో వీటీ రాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. స్థానికంగా తొమ్మిదేళ్లుగా చలివేంద్రం నిర్వహిస్తున్నామని, బాటసారులు, వాహనదారులకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. కార్యక్రమం బీజేపీ నాయకులు మద్ది రాజశేఖర్‌రెడ్డి, ఫౌండేషన్ సీఈఓ ధరనేశ్వర్, బ్రాంచి మేనేజర్ కాలేరు నిఖిత, కిషోర్‌రెడ్డి, రింటు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ సీతారామ్

కందుకూరు: యువత సమాజానికి ఉపయోగపడే పనులు చేయడానికి ముందుకురావాలని కందుకూరు సీఐ సీతారామ్ అన్నారు. సోమవారం కందుకూరు గ్రామంలో ఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మోటె రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు పాముల రవీందర్, చిందం ప్రశాంత్, కందాడి శ్రీనివాస్, పట్నం నరేశ్, నాయకులు సరికొండ పాండు, సరికొండ జగన్, ఎగ్గిడి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ నేత శ్రీనివాసరావుకు నివాళి



శ్రీనివాసరావు పార్థీవ దేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లోని ద్వారకపురి కాలనీలో నివాసం ఉంటున్న టీఎన్‌జీవోస్ నేత శ్రీనివాసరావు అనారోగ్యంతో ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం మృతుడి నివాసానికి చేరుకొని పార్థీవదేహానికి నివాళులర్పించారు. మృతుడి భార్య, కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, బీజేపీ నేత అందెల శ్రీరాములుయాదవ్, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి, హన్మంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, కుటుంబసభ్యులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

షాబాద్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ముద్దెంగూడ ఎంపీటీసీ మాజీ సభ్యుడు కమ్మరి చెన్నయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని నంకెపల్లిగూడలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

చదవాలి.. మెరవాలి



అమీర్‌పేట్ పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక తరగతులు

- 21 నుంచి పది పరీక్షలు
- పుస్తకాలతో విద్యార్థుల కుస్తీ
- పక్కా ప్రణాళికతో ఉపాధ్యాయులు
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు

మహేశ్వరం: పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో.. విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. అత్యధిక మార్కులు సాధించేందుకు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. చదువులో వెనుకబడిన వారిని గుర్తించి, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వంద శాతం మార్కులతో మెరిసేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరగనుండగా.. అందుకు ఏర్పాట్లు అధికారులు సిద్ధం చేస్తున్నారు.

మండలంలో ఇలా..

మహేశ్వరం మండలం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 1,874 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారు. మండలంలో మొత్తం 9 పరీక్ష కేంద్రాలు (మహేశ్వరం బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్-1, స్కూల్-2, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులం, రావిర్యాల, తుక్కుగూడ బాలుర ఉన్నత పాఠశాలలు, దేవేంద్ర విద్యాలయం-1, 2) ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు, కస్తూర్బా గాంధీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయ బృందం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. అందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

ఒత్తిడిని అధిగమించాలి

పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. పాఠాలు చెప్పడమే కాకుండా.. వారికి ప్రేరణ కలిగే విషయాలను బోధిస్తూ.. ఉత్తేజ పరుస్తున్నారు. ఆత్మస్థైర్యం పెంపొందిస్తున్నారు. పదికి పది గ్రేడ్ మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రోత్సహిస్తున్నారు.

10/10 సాధిస్తా



వార్షిక పరీక్షలో 10/10 గ్రేడ్ పాయింట్లు సాధిస్తాను. ఆ నమ్మకం ఉంది. ఆ దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహించడంతో పాటు.. ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేస్తున్నారు. గతంలో మా అమీర్‌పేట్ పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించింది. ఈసారి అదే పునరావృతం అవుతుంది.

– బి.నవ్య, విద్యార్థి, అమీర్‌పేట్

ప్రత్యేక తరగతులు



పది పరీక్షలకు ప్రిపేరవుతున్నాను. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సందేహాలను నివృత్తి చేస్తున్నారు. పరీక్షలంటే భయం వీడాలని ప్రోత్సహిస్తున్నారు. అందుకు తగిన సలహాలు, సూచనలు చేస్తున్నారు. వారి ప్రోత్సాహంతో 10/10 గ్రేడ్ సాధిస్తానన్న భరోసా ఉంది.

– వినయ్ కుమార్, విద్యార్థి

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం



ఈ విద్యా సంవత్సరం పది పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం. అందుకు నిత్యం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. పిల్లలకు అల్పాహారం అందించి పాఠాలు బోధిస్తున్నాం. ఇటీవల ప్రీ ఫైనల్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాం.

– ఎస్.యాదయ్య, హెచ్ఎం, బాలుర ఉన్నత పాఠశాల, అమీర్‌పేట్

సర్కారు బడుల్లో మెరుగైన వసతులు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎంఈఓలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అందుకు కావాల్సిన సౌకర్యాల గురించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఎంఈఓలకు సూచించారు. నగరంలోని ఆయన నివాసంలో సోమవారం ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల విద్యాధికారులు పాండు, సర్దార్ నాయక్, చంప్లానాయక్, సత్యనారాయణ, మిషన్ భగీరథ డీఈఈ మోహన్‌రెడ్డి, ఏఈ శరత్‌లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధి వివిధ మండలాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

గురుకులాల ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం

- పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్
- ఎమ్మెల్యే కసిరెడ్డికి సన్మానం

కడ్తాల్: రాష్ట్ర వ్యాప్తంగా 55 యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల ఏర్పాటు, వాటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.11 వేల కోట్లను కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూలుకు రూ.200 కోట్లు కేటాయిస్తూ.. కల్వకుర్తి నియోజకవర్గాన్ని మొదటి దశలో ఎంపిక చేసి, పాఠశాల నిర్మాణానికి నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. సోమవారం స్థానిక నాయకులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి సన్మానించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోనుందని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడించారు. మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, నాయకులు కేశవులు, కొండల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రమణారెడ్డి ఉన్నారు.

నేడు తుక్కుగూడలో సెమినార్

తుక్కుగూడ: సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తునాయక్ తెలిపారు. సోమవారం పుర కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ సెమినార్‌కు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, ప్రొఫెసర్ హరగోపాల్, పాశం యాదగిరి తదితరులు హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి కార్మికులు, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీజేవైఎం జల్‌పల్లి అధ్యక్షుడిగా నాగార్జున



నియామకపత్రం అందుకుంటున్న నాగార్జున

పహాడీషరీఫ్: బీజేవైఎం జల్‌పల్లి మున్సిపాలిటీ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఎం.వివేకానంద(కపిల్) గౌడ ఆధ్వర్యంలో బీజేవైఎం అధ్యక్షుడిగా పెబ్బేటి నాగార్జున, కార్యదర్శిగా గుర్రం శివకుమార్‌ను నియమించారు. అనంతరం నియామకపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎనగండ్ల శ్రీధర్ గౌడ్, నాయకులు గణపతి చించోలే, మనోజ్, సంతోష్, హరికృష్ణ, సుమిత్, శ్రీను, మల్లేశ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



చక్రతీర్థం కార్యక్రమంలో భక్తులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వేంకటగిరి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు ఆలయ ధర్మకర్త గూడ కృష్ణమాచార్యులు, రాధాకృష్ణశర్మ, ఆనంద్‌శర్మల ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం చక్రతీర్థం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపించారు.

బోర్ మోటార్ ప్రారంభం



మోటార్‌ను ప్రారంభిస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి

ఆమనగల్లు: తలకొండపల్లి మండల పరిధి సడక్‌తండా గిరిజనుల నీటి సమస్యకు ఆమనగల్లు లయన్స్‌క్లబ్ పరిష్కారం చూపింది. తండాలో నీటి ఎద్దడి నేపథ్యంలో సమస్య తీరుస్తామని క్లబ్ సభ్యుడు దోమ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు తండాలో సోమవారం బోరుబావిని బాగుచేయించి, నూతన బోరుమోటార్‌ను క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సభ్యులు అందజేశారు. అనంతరం మోటార్‌ను ప్రారంభించారు. లయన్ సభ్యులు కండె ఓంకారం, మధుసూదన్‌రెడ్డి, పాండురెడ్డి, పాషా పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

చేవెళ్ల: నియోజకవర్గంలోని గ్రామీణ యువతులకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేకంగా మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ మెగాజాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన యువతులకు ప్రముఖ ఎంఎన్‌సీ ఎలక్ట్రానిక్ కంపెనీ కొంగరకలాన్, తుక్కుగూడకు చెందిన కంపెనీ వారితో ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. 18ఏళ్ల వయస్సు పైబడిన వారు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిల్ అయినవారు అర్హులని తెలిపారు. నెలకు జీతం 15వేలు వరకు ఉంటుందని తెలిపారు. జాబ్‌మేళాకు హాజరయ్యే వారు పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, బ్యాంక్‌ఖాతా పుస్తకం జిరాక్స్‌లతో పాటు రెండు పాస్‌ఫొటోలు తీసుకురావాలని తెలిపారు. ఇతర వివరాలను 9390907201, 6301599675, 9390607518, 7569089109 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎంఈఎఫ్ డివిజన్ కమిటీ ఎన్నిక



నూతన కమిటీతో ఎంఈఎఫ్ నాయకులు

కందుకూరు: మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎంఈఎఫ్) కందుకూరు డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకుడ సోమవారం ఎన్నుకున్న కమిటీని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్ ప్రకటించారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా యు.యశ్వంత్, అధ్యక్షుడిగా బి.యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా జె.కృష్ణ, కోశాధికారిగా జె.శ్రీను, ఉపాధ్యక్షుడిగా బి.రాందాసు, సహాయ కార్యదర్శిగా ఎం.చంద్రశేఖర్, కార్యనిర్వాహక సభ్యుడిగా జె.బాల్‌రాజులను ఎన్నుకున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేపల్లి కృష్ణమాదిగ, ఎంఎస్పీ అధ్యక్షుడు గానుగపేట జంగయ్య పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

మీర్‌పేట: మీర్‌పేట ఎంపీటీసీ మాజీ సభ్యురాలు, కార్పొరేటర్ ఎనుగుల అనిత, అనిల్‌యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జిల్లెలగూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దాదాపు 200 మంది మహిళలను సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేశామని, అనంతరం లక్కీ డ్రా నిర్వహించి బహుమతులు ప్రదానం చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మేకల విజయలక్ష్మి, దోమలపల్లి ధనలక్ష్మి, మాదరి సురేఖ, గడ్డమీది రేఖ, అంగన్‌వాడీ టీచర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు భిక్షపమ్మ, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



మహిళలను సత్కరించి జ్ఞాపికలు అందజేస్తున్న అనిత, అనిల్‌యాదవ్ దంపతులు

నల్లా బిల్లులను మాఫీ చేయాలని వినతి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

మీర్‌పేట: కార్పొరేషన్‌లో అధిక ఇంటి పన్నులను తగ్గించడంతో పాటు వీకర్ సెక్షన్‌లలో నీటి బిల్లులను మాఫీ చేయాలని బీజేపీ మీర్‌పేట నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి, మీర్‌పేట కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మీర్‌పేట1,2 అధ్యక్షులు భిక్షపతిచారి, ముఖేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పక్కనే ఉన్న బడంగ్‌పేట, జీహెచ్ఎంసీలో కంటే పేద, మధ్యతరగతి ప్రజలు నివసించే మీర్‌పేట ప్రాంతంలోనే ఎక్కువగా ఇంటి పన్నులు వసూలు చేయడం సరైందికాదన్నారు. వీకర్‌సెక్షన్ కాలనీలను గుర్తించి నీటిబిల్లులను మాఫీ చేయాలని, గతంలో కౌన్సిల్ సమావేశంలో అధికారులను ఆదేశించామని, బిల్లుల మాఫీకి సత్వరమే చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. నీటి బిల్లుల మాఫీ, పన్నులు తగ్గించేంత వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సోమేశ్వర్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, కాసోజు అర్పిత, లతాశ్రీ, కీసర హరినాథ్‌రెడ్డి, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, గౌరీశంకర్ కిషోర్, సూల ప్రభాకర్, గడ్డం జగన్ తదితరులు ఉన్నారు.

నాణ్యతలేని నిర్మాణాలతో ప్రజాధనం వృథా



పగుళ్లు వచ్చిన డ్రైనేజీని పరిశీలిస్తున్న మల్లారెడ్డి, కాలనీవాసులు

బడంగ్‌పేట్: నాణ్యతా ప్రమాణాలు లేకుండా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి ప్రజాధనం వృథా చేస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 26వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి అధికారులను కోరారు. సోమవారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధి, అల్మాస్‌గూడలోని 26వ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలోని రోడ్ నంబర్-1లో డ్రైనేజీ పనులను కాలనీవాసులతో కలిసి నవారు మల్లారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేశారని, సదరు గుత్తేదారు నాసిరకం పనులు చేపట్టడంతో పగుళ్లు వచ్చాయని ఆరోపించారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఈఈ దృష్టికి తీసుకొచ్చి, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్న గుత్తేదారుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీలు, సీసీరోడ్లు, బీటీరోడ్ల ఇతర అభివృద్ధి పనుల విషయంలో కమిషనర్ దృష్టి సారించాలని, నాణ్యత ఉంటేనే బిల్స్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణ, వెంకటేశ్‌గౌడ్, తిరుపతిరావు, కరణాకర్‌రెడ్డి, మహ్మద్ వలీ, శశిధర్, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

రామాలయం నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న వేదపండితులు తదితరులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలోని శివసూర్య రామాలయం నిర్మాణానికి సోమవారం వేద పండితులు భూమిపూజ చేశారు. పండితులు బ్రహ్మశ్రీ సన్నిధానం శ్రీధరశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రామ్మూర్తి, వక్కలంక శ్రీనివాసరావు, రామాచార్యులు, వన్నాడి శ్రీనివాస్, శివరాం, వుటుకూరి దయాకర్, దండెం జనార్దన్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ దేవాలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంద న్నారు. ఈ సందర్భంగా ఎక్కడలేని సూర్య దేవాలయం.. ఈ ప్రాంతంలో నిర్మిస్తున్నందున భక్తులు ఆరోగ్య రీత్యా పూజలు చేసుకునే భాగ్యాన్ని ప్రసాదిస్తున్న డాక్టర్స్ కాలనీలోని శ్రీసూర్య రామాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులను వారు అభినందించారు. ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్ల కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి అంజన్, రాధాధీరజ్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ఆమె’ అన్ని రంగాల్లో రాణించాలి

ఎంపీడీఓ కుసుమ మాధురి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మాధురి

ఆమనగల్లు: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఎంపీడీఓ కుసుమ మాధురి అన్నారు. పట్టణంలోని రైతు వేదికలో సోమవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీఓతో పాటు.. ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిరేఖ, ప్రజ్వల సంస్థ ప్రాజెక్టు మేనేజర్ బలరామ కృష్ణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమనగల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రతిభ కనబర్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, సుజాత, ఆయాలు మంగమ్మ, సరస్వతిలను సన్మానించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. మహిళలు ఉన్నత చదువులు చదువుకోవాలని, ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు పట్టణంలో కస్తూర్బా గాంధీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. మహిళా సాధికారతకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మజ్యోతి, ప్రజ్వల సంస్థ సిబ్బంది సురేశ్‌కుమార్, అంబర్‌సింగ్, ఉమ, మితాలిరాజ్, రోజ తదితరులు పాల్గొన్నారు.

ఆరెకటిక సభను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న సుభాష్

ఆమనగల్లు: నగరంలోని రవీంద్రభారతిలో ఈ నెల 11న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక మహాసభను జయప్రదం చేయాలని సూర్యవంశ ఆరెకటిక సంఘం మండల అధ్యక్షుడు సుభాష్ కోరారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంఘం చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సభకు పెద్ద ఎత్తున ఆరెకటికలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజశేఖర్, నర్సోజి, రమేశ్, నగేశ్, బబ్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ జరిగేదాకా.. ఫలితాలు ఆపండి



నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆమనగల్లు: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యే వరకు ఉద్యోగ పరీక్ష ఫలితాలను ఆపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. గ్రూప్ 1,2,3తో పాటు.. అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలన్నారు. సమితి ఆధ్వర్యంలో సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలను జెడ్పీటీసీ నర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలను మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురాములు, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ యాదయ్య, మల్లయ్య, పాండుయాదవ్, మీసాల మహేశ్, సమితి మండల అధ్యక్షుడు శ్రీనుమాదిగ, జిల్లా నాయకులు శ్రీకాంత్, నాయకులు రాంచంద్రయ్య, కుమార్, యాదయ్య, సుధాకర్, నారాయణ, రాజు, సంజీవ, మార్కండేయ, గణేశ్, మహేశ్, గోపాల్, శ్రీశైలం, వంశీ, రవితేజ, రాజు తదితరులు పాల్గొన్నారు.